ఇసుక అక్రమ రవాణా,డంపింగ్ చేస్తే కఠిన చర్యలు

సిపి డాక్టర్ అనురాధ

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా, డంపింగ్ చేసినా కఠినచర్యలు తీసుకుంటామని సీపీ డాక్టర్ అనురాధ హెచ్చరించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ జిల్లా పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు,విక్రయం చేసినవారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో అను మతి లేకుండా ఇసుకను తరలించడం అక్రమంగా నిల్వచేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసుశాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తుందన్నారు. ఇసుక తరలింపుకు ప్రభుత్వ అనుమతులు తప్పని సరి అన్నారు. ఇసుక అక్రమంగా రవాణా చేసిన నిల్వ చేసిన వెంటనే డయల్ 100కు లేదా సిద్దిపేట పోలీసు కంట్రోల్ రూమ్ 8712667100కు సమాచారం అందించాలని పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

కాళేశ్వరం నీటితో మత్తడి పారుతున్న హల్దీ ప్రాజెక్టు

వెల్దుర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఉమ్మడి మండలంలోని హల్దీ ప్రాజెక్టులోకి కాళేశ్వరం నీటిని వదలడంతో మంగళవారం ప్రాజెక్టు మత్తడి పారుతోంది. దీంతో పరిసర ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాగునీటికి ఎంతో దోహదప డుతుందని, భూగర్భ జలాలు పెంపొంది పంటలు పండేందుకు ఎంతో అనువుగా ఉంటుందన్నారు. ప్రభుత్వం కాళేశ్వరం నుండి నీటిని విడుదల చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు.

మత్తడి పారుతున్న హల్దీ ప్రాజెక్టు

నామినేషన్‌ను దాఖలు చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

నామినేషన్ దాఖలు చేసిన కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని బల్దియాలో జిహెచ్ఎంసి కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబర్‌కు నిర్వహించే ఎన్నికల్లో నిలబడేందుకు మంగళవారం రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిజర్నింగ్ అధికారికి కార్పొరేటర్ పుష్పనగేష్ తన నామినేషన్‌ను అందచేశారు.

విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలి

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

మహిళా డిగ్రీ కళాశాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మను చౌదరి

జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి మంగళవారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను అకస్మికంగా సందర్శించి కళాశా లలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న తరగతి గదులు, లైబ్రరీ తది తర వసతులను పరిశీలించారు. ఎమ్మెస్సీ కంపూటర్స్ మొదటి సంవత్స రం చదువుతున్న విద్యార్థులతో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుపై కొన్ని ప్రశ్నలు వేసి సబ్జెక్ట్ నాలెడ్జిని పరిశీలించారు. విద్యార్థుల కెరీర్లో సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగెకరంగా ఉంటుందని అధ్యాపకుల మార్గదర్శ కత్వంలో కంప్యూటర్లో అన్ని విభాగాలను శ్రద్ధతో చదువుకోవాలన్నారు. అనంతరం మహిళ డిగ్రీ కళాశాల పరిసరాల్లోని కాలనీలోని గృహాలకు తాగునీరు అందించేందుకు అవసరమైన ట్యాంక్ నిర్మాణానికి కళాశాల అవరణ, పక్కనే ఉన్న మియావకి ప్లాంటేషన్‌లో స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషన్ అశిత్‌కుమార్, ప్రిన్సిపల్ జీవన్ కుమార్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టండి

సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్,మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్‌హమీద్

మాట్లాడుతున్న అబ్దుల్ హమీద్

హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : పారిశుధ్యంపై అధి కారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని జిల్లా అడిషనల్ కలెక్టర్(స్థానిక సం స్థలు) మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అన్నారు. మంగళ వారం హుస్నాబాద్ మున్సిపాలిటీని సందర్శించగా కమిషనర్ మల్లి ఖార్జున్‌గౌడ్ ఆయనను శాలువాతో సత్కరించి పూలమొక్క అందచేసి స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణంలో 100 శాతం ఆస్తి పన్నులు వసూళ్లు చేయడం, నీటి సరఫరాతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నక్ష కార్యక్రమానికి హుస్నాబాద్ మున్సిపాలిటీ పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైందని పట్టణ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజరు భూమానందం, ఏఈ మహేష్, జేఏవో హారతి, ఇంచార్జీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ జాలిగం శంకర్, తదితరులు ఉన్నారు.

మసిరెడ్డి తండాకు బస్సు సౌకర్యం కల్పించండి

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు గ్రామస్తుల వినతి

హుస్నాబాద్ టౌన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: అక్కన్నపేట మండలం మసిరెడ్డితండాకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్థులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లా డుతూ సిద్దిపేట నుండి ఆర్టీసీ బస్సు నంగునూరు, గట్లమల్యాల వరకు నడుస్తుంటాయని గట్లమల్యాల నుండి తమ గ్రామానికి రెండు కిలో మీటర్లు దూరం ఉంటుందని ఈ బస్సులను తమ గ్రామ వరకు నడిచే విధంగా సహకరించాలని కోరారు. గ్రామానికి బస్సుసౌకర్యం లేకపోవడం తో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని తమగోడును మంత్రితో వెల్లబోసుకున్నారు. ఈ విషయంలో మంత్రి సానూకూలంగా స్పందించినట్లు వారు చెబుతున్నారు.

సిసి కెమెరాలను ప్రారంభించిన ఎస్పి

కొల్చారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని, ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసు లతో సమానమని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోతంశెట్టిపల్లి గ్రామ పరిధిలో సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, ప్రజా ప్రతినిధులు ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్ఐ గౌస్, సిబ్బంది ఉన్నారు.

సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహించాలి

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి11,ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్ 1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్ర శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికా రులను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమని అన్నారు.నియమ నిబంధనలపై ఎన్ని కల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవా లన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి వివాదా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

లకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించా లన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషిం చాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందు గానే ఎంపిక చేసుకుని, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ ప్రక్రియలను ఈసి మార్గ దర్శకాలకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు స్వీయపర్యవేక్షణలో నిర్వహించాలని సూచించారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఉప సంహరణకు అనుమతించాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన గుర్తులతోపాటు నోటా.. సింబల్‌ను చేర్చాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ తరగతుల్లో జానకిరెడ్డి,ఈడిఎస్‌సి కార్పొరేషన్ రామా చారి, ఎపిడి బాలరాజు, ఆర్ఓలు,సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

మెదక్ అదనపు కలెక్టర్ నగేష్

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఈ నెల 27న జరుగనున్న మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గం, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నిక ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన పీవోలు, ఏపీవోలు, సెక్టార్, నోడల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఈ నెల 27న నిర్వహించే మెదక్, నిజామాబాద్, అది లాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల పోలింగ్ నిర్వ హణపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలు 22 ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 11,953 మంది ఓటర్లు అని, ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు 21ఉండగా, 1281 మంది ఓటర్లు అని, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. 43 మంది పీవోలు, 43 ఏపీవోలకు విధులు కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ నిర్వహణలో పీవోలు, ఏపీవోల విధులు చాలా కీలకమని తెలిపారు. విధులపై పీవోలు, ఏపీవోలు ఎన్నికల సంఘం విడుదల చేసిన హ్యాండ్ బుక్ ప్రకారం సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. పీవోలు, ఏపీవోలు హ్యాండ్ బుక్‌ను చదవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ బ్యాలెట్ పేపరు ద్వారా జరుగుతుందని తెలిపారు. కౌంటర్ ఫైల్‌పై ఓటరు యొక్క సీరియల్ నెంబర్, పోలింగ్ కేంద్రం సంఖ్య తప్పకుండా నమోదు చేయాలని అన్నారు. పురుషుల, మహిళా ఓటర్ల సంఖ్యను తప్పక నమోదు చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణం గా పరిశీలించి ఇవ్వాలని, ఓటర్లు ఓటు హక్కులో పీవో ఇచ్చిన వాయిలెట్ కలర్ స్కెచ్ పెన్ ద్వారా ఓటువేసే వ్యక్తి పేరు పక్కన క్రమసంఖ్యలో మాత్రమే నంబర్లు రాయాలని తెలిపారు. బ్యాలెట్ పేపర్ జాగ్రత్తగా మడిచి డబ్బాలో వేయించాలని, పీవో లతోపాటు పోలింగ్ కేంద్రాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ఉద యం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. సాధా రణ ఎన్నికల మాదిరి మాక్ పోలింగ్ ఉండదని, కాబట్టి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో పోలింగ్ బాక్స్ ఓపెన్ చేసి చూపించాలని, దాన్ని విడియో చిత్రీకరణ చేయాలని, తర్వాత ఆ బాక్సును సీల్ వేసి క్లోజ్ చేసిన తర్వాత పోలింగ్ ప్రారంభించాలని తెలిపారు. బ్యాలెట్ బాక్సు నిండితే మరొక బాక్సు ఏర్పాటు చేస్తే మొదటి బాక్సు నంబర్ పోలింగ్ కేంద్రం నంబర్ స్పష్టంగా రాయాలని సూచించారు. ఓటర్లు పేరులో తప్పులు ఉంటే , ఏదేని గుర్తింపు కార్డు ఆధారంగా ధ్రువీకరణ తర్వాత ఓటు హక్కు కు అనుమతించాలని తెలిపారు. టెండర్, చాలెంజ్ ఓట్లు ఏవైనా నమోదు అయితే పోలింగ్ అధికారు లకు ఇచ్చే ప్రత్యేకమైన ఎన్వలప్‌లలో భద్రపరచా లన్నారు. ఓటర్లకు ఓటు వేసిన తర్వాత ఎడమ చేతి వేలుకు ఇంకును అంటించాలని తెలిపారు. పోలింగ్‌రోజున ఓటర్లు సెల్ ఫోన్, పెన్, పెన్సిల్, మంచినీళ్లు బాటిల్స్ తదితర ఎలాంటి వస్తువులను పోలింగ్ కేంద్రం లోపలికి అనుమతించకూడదని తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవోలు, ఏపీవోలు, వోపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుకు అవకాశం కల్పించడం జరుగుతుందని, పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేయాలని అన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరిండెంట్ శ్రీనివాసాచారి, జిల్లా స్టైన్స్ అధికారి రాజిరెడ్డి, సంబంధిత పీవోలు, ఏపీవోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

చర్లపల్లిలో ఘనంగా నల్ల పోచమ్మకు బోనాలు

వెల్దుర్తి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: మండలంలోని చర్లపల్లి గ్రామ పంచా యతీ పరిధిలో నల్ల పోచమ్మకు మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలను ఊరేగించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే జాతరలో భాగంగా మంగళ వారం గ్రామంలోని మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ దేవాల యంలో 12వ వార్షికోత్సవంలో భాగంగా ఉత్సవాన్ని నిర్వహిస్తారు. అలాగే హనుమాన్ దేవాలయంలో 12వ వార్షికోత్సవాన్ని భక్తులు, ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో హోమాదులను నిర్వహించారు. పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా వార్షికోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మండల సర్పంచిల ఫోరం అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాతర ఏర్పాట్లు

పాపన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాలను పురస్కరించుకుని ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయంలో నిర్వ హించే జాతర ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ నెల 26,27, 28వ తేదీలలో జరిగే జాతర ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు ఏడుపాయల వనదుర్గా భవాని మాతన దర్శించుకునేందుకు వస్తారని, ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులు తమ వాహనాలను పార్కింగ్ చేసుకునేలా, క్యూలైన్‌లో దర్శనానికి వెళ్లేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆలయపరిసరాల్లో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రాంతాన్ని ఎస్పి పరిశీలించారు. కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్, సిఐ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఓటుతో పట్టభద్రులు-నోటుతో అభ్యర్థులు

-మండలాల వారీగా టీం సభ్యులు
-ముఖ్య అనుచరులకు డబ్బుల మూటలు

పాపన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలు ఈ నెల 27న జరగనున్న తరుణంలో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ఏజంట్లను ఏర్పాటు చేసు కుని డబ్బులతో ప్రలోభాలకు తెరతీశారు. కరీం నగర్ జోన్ పరిధిలోని మెదక్, నిజామాబాద్, అదిలా బాద్, కరీంనగర్ నాలుగు జిల్లాల్లో ఓటర్లు ఉండ టంతో అభ్యర్థి ఒక్కో జిల్లాకు కొందరు తన అను చరులను ఏర్పాటు చేసుకుని ఓటర్లకు నోట్లతో ప్రభావితం చేసుకునేందుకు ముమ్మర ఏర్పాట్లు పూర్తి చేసి పావులు కదుపుతున్నారు. ప్రతి ఎన్నిక ప్రజాస్వామ్య వైభవానికి ప్రతిక, కాని పట్టభద్రుల ఓటు కోసం రాజకీయాలు చేసే పద్ధతి ప్రతిసారి ఒకే కథను పునరావృతం చేస్తోంది. తెలంగాణ శాసన మండలి ఎన్నికలు సమీపిస్తేను పట్టభద్రుల సమస్య లపై చర్చలు మొదలవుతాయి. నిరుద్యోగులు, పట్టభద్రులు ప్రభుత్వ నిరక్ష్యానికి, మోసపూరిత వాగ్దానాలకు బలిపశువులుగా మారుతున్నారు. ఎన్నికల హడావుడిలో తాత్కాలిక హామీలతో ఆక ర్షించే నాయకత్వం కంటే నిజమైన పరిష్కారాలను తీసుకొచ్చే అభ్యర్థులను పట్టభద్రులు ఎంచుకోవాల్సిన సమయం ఆనసన్నమైంది. ఈ ఎన్నికలు విద్యా వంతులైన ఓటర్లను మాత్రమే కాదు, రాష్ట్ర భవిష్య త్తుకు కీలకం. గత పదేళ్లలో నిరుద్యోగ భృతి, ఉద్యోగాల కల్పన పేరుతో నిరుద్యోగ పట్టభద్రులకు జరిగిన అనుభవాలను, నష్టాన్ని దృష్టిలో పెట్టు కుని తాత్కాలిక ప్రలోభాల వెనుక రాజకీయ అస మర్థతను గుర్తించి చైతన్యవంతమైన నిర్ణయాలతో తమ ఓటును వినియోగించాలి. పట్టభత్రుల ఓటు ఒక మార్గదర్శకమవుతే ప్రజాస్వామ్యం బలపడు తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

ప్రతిసారీ పునరావృతం అవుతోంది...

శాసన మండలి ఎన్నికలు సమీపిస్తున్నప్పుడే పోటీ చేసే అభ్యర్థులు పట్టభద్రులను గుర్తు చేసు కోవడం అనేది ఓటు బ్యాంకు రాజకీయాలకు పరా కాష్ట, ఇది కేవలం ఓటు కోసం నిరుద్యోగులు, పట్ట భద్రులను తాత్కాలికంగా ప్రోత్సహించే మోస పూరిత ర్యలాగే కనిపిస్తోంది. ఎన్నికల సమయం లో అభ్యర్థులు తమ స్వలాభాల కోసం తాత్కాలిక ఆకర్షణలను ప్రభావితం చేయడం విద్య, ఉపాధి వంటి ముఖ్యమైన అంశాలను పక్కన పెట్టి తాత్కా లిక అవసరాలను దృష్టిలో పెట్టి తప్పుదారులలో ఆకర్షణీయమైన హామీలు ఇవ్వడం ఆనవాయితీగా మారిన మోసంగా ప్రతి ఎన్నికల సమయంలో ఇదే విధానం పునరావృతం అవుతోంది. కాని దీనిపట్ల పట్టభద్రులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు లభిచడం లేదు. పట్టభద్రుల సమస్యలపై అనే వాగ్దానాలు చేసినప్పటికి అవి తాత్కాలిక ఉపశమనాలతో క్పానిక చర్చలకే పరిమితం అవుతున్నాయి.

ఆకర్షించే వ్యూహాల అంతరార్థం...

ప్రజాసేవ అనేది దీర్ఘకాలిక కృషి, నిబద్ధత పట్టు దలతో సాధించాల్సిన లక్ష్యం కాని గతంలో ప్రజా సేవ చేయని కొందరు, రాబోయే ఎన్నికల దృష్ట్యా పట్టభద్రుల ఓటర్లను ఆకర్షించేందుకు కొందరు వ్యూహాత్మక చర్యలు చేపడుతున్నారు. విద్యా వ్యాపారాలు చేసి కోట్లు సంపాదించినవారు లేదా రాజకీయ పదవుల కోసం ఉద్యోగాలకు రాజీనామా చేసినవారు, గ్రామస్థాయిలో అనుచరులను నియ మించి ఆకర్షణీయమైన జీతాలు ఆఫర్ చేస్తూ పట్ట భద్రుల వివరాలను సేకరిస్తున్నారు. స్వార్థ ప్రయో జనాలకు ఉపయోగించడమే కాకుండా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తు న్నారు. డబ్బు ఖర్చు చేస్తూ అనుచర వర్గాల మద్ద తుతో ప్రచారహంగామాలు నిర్వహిస్తున్నారు. భారీ ర్యాలీలు, ఫెక్సీలు, ఆత్మీయ సమ్మేళనాల పేరుతో కార్యక్రమాలు చేపట్టి పట్టభద్రుల ఓట్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. యువతను మభ్యపెట్టడం, వారి వ్యక్తిత్వ సమాచారాన్ని సేకరించడం వంటి చర్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఓటు హక్కును బాధ్యతగా వినియో గించి నిజమైన అభ్యర్థులను ఎన్నుకోవడం సమా జానికి న్యాయం చేస్తుంది.

అంతర్జాతీయ సదస్సులో విదేశీ ప్రతినిధులతో కలెక్టర్ రాహుల్‌రాజ్

అంతర్జాతీయ సదస్సుకు కలెక్టర్‌కు ఆహ్వానం

సంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: ఢిల్లీలో జరిగిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల అంతర్జాతీయ సదస్సుకు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. జిల్లా కలెక్టర్‌గా మూడు జిల్లా ల్లో పనిచేసి పాలనాపరమైన అనుభవాలను దేశ, విదేశీ ప్రతినిధులతో పంచు కున్నారు. మంగళవారం ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రే టీవ్ సైన్సెస్(ఐఐఏఎస్), భారత ప్రభుత్వ ఆధీనంలోని పరిపాలనా సంస్క రణల విభాగం (డీఏఆర్‌పీజీ) సంయుక్తంగా నిర్వహించిన తదుపరి తరం పరి పాలనా సంస్కరణల సదస్సుకు కలెక్టర్ రాహుల్‌రాజ్ ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదస్సులో పాల్గొన్న దేశ, విదేశ ప్రతినిధులతో తదుపరి తరం పరిపాలనపై, గత నాలుగు సంవత్సరాలలో మూడు జిల్లాల్లో కలెక్టర్‌గా పాలనాపరంగా గుడ్ గవర్నెన్స్‌లో తన అనుభవా లను పంచుకున్నారు. ఆలాగే ఇతర దేశాలలోని పరిపాలన సంస్కరణల గురించి తెలుసుకున్నారు.సమావేశంలో దేశ, విదేశాల పరిపాలన సంబంధిత ప్రతినిధులు హాజరయ్యారు.

పంచాయతీ ఎన్నికలు పకడ్డందీగా నిర్వహించాలి

-శిక్షణ శిబిరంలో శిక్షణ కలెక్టర్ మనోజ్

మాట్లాడుతున్న శిక్షణ కలెక్టర్ మనోజ్

జహీరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: పంచాయతీ ఎన్నికలు పకడ్బందీ గా నిర్వహించాల్సిన అసవరం ఉందని శిక్షణ కలెక్టర్ మనోజ్ సూచించారు. మంగళవారం ఎంపిపి సమావేశ మందిరంలో ఎన్నికలకు సంబంధించి డివిజన్ స్థాయి ఆర్వో, ఏఆర్వోలకు పట్టణంలోని డిగ్రి కళాశాలలో ఆర్‌డిఓ రామిరెడ్డి, డిఎల్‌పిలోల ఆధ్వర్యంలో శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మనోజ్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నామినేషన్ మొదలుకొని ఎన్నికల ఫలితాల వరకు, ఉప సర్పంచ్ ఎన్నిక వరకు ఎన్నికల అధికారులు, సిబ్బంది విధుల నిర్వహణ పట్ల ఆప్రమత్తండా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిఎల్‌పిలో, ఎంపిడిఓ ఎంపిఓలు పాల్గొన్నారు.

పంట పొలాలకు సాగు నీరు అందించాలి

కొండపాక, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : రైతుల పంట పొలాలు ఎండి పోకుండా సాగునీరు కెరువుల్లోకి విడుదలచేయించాలని మంగళవారం మర్పడ్గ గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపస్‌పల్లి రిజర్వాయర్ (దేవాదుల ప్రాజెక్ట్) ద్వారా తిమ్మారెడ్డిపల్లి కాలువ నుండి రాంపల్లి, మర్పడ్గ గ్రామంలోని చెదువులు నింపి రైతుల పంట పొలాలు ఎండి పోకుండా చూడాలని కోరారు. చెరువుల్లో నీరులేక బోరు భావులు ఎండి పోతున్నాయని వారు అవేదన వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ అధికారులకు అదేశాలు జారీ చేసి రిజార్వాయర

అంతులేని విషాదం

కుటుంబ పెద్ద మృతితో రోదిస్తున్న మహిళ

-మహాకుంభమేళ రోడ్డు ప్రమాద ఘటనతో నాచారంలో విషాదచాయలు

-నాచారం, తార్నాక, మూసారాంబాగ్‌కు చెందిన ఏడుగురు మృతి

రోదిస్తున్న మహిళ

నాచారం కార్తికేయనగర్, రాఘవేంద్రనగర్‌లో మృతుల కుటుంబాలను పమార్శించేందుకు వచ్చిన స్థానిక జనం, వారి కుటుంబ సభ్యులు

నాచారం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : ప్రయాగ్‌రాజ్ కుంభమేళ అమృతస్నానాలకు నగరం నుంచి వెళ్లిన భక్తులు అనుకోని ప్రమాదంతో అనంత లోకాలకు వెళ్లిన ఘటన వారి కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. కుంభమేళకు వెళ్లి తిరిగి మంగళవారం వస్తుండగా ఎన్‌హెచ్...30 పై మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ జిల్లా సిహూరా వద్ద వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సులు లారీ ఢీ కొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంతో అక్కడికక్కడే ఏడుగురు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాద ఘటనతో నాచారం, తార్నాక, ముసారంబాగ్ తదితర ప్రాంతాల్లో విషాద చాయలు అలుముకున్నారు. ఎక్కడ చూసినా ప్రజలు అయ్యో పాపం అంటూ తమ ఆవేదనను వెలుబుచ్చగా ..మృతుల కుటుంబాల్లో ఆర్థనాదాలు మిన్నంటాయి. మృతులందరు స్నేహితుల కుటుంబాలే కావడంతో నాచారంలో మరింత విషాదం అలుముకుంది. తొమ్మిది మంది మహాకుంభమేళకు వెళ్లి తిరిగి వస్తుండగా ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం నగరం నుంచి ప్రయాగ్‌రాజ్‌కు మిని బస్సులో వెళ్లిన వారు తిరిగిరాని లోకాలకు వెళ్లారు.తొమ్మిది మంది కలిసి మినిబస్సులో వెళ్లారు. ఇందులో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్రగాయాలకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. నాచారం కార్తికేయ నగర్ తిరుమల మేడికల్ షాపు నిర్వహించే రాంపల్లి రవి కుమార్ (56), నాచారం కార్తికేయ నగర్ సాయిలీల అపార్ట్‌మెంట్‌లో ఉంటున్న చెందిన బోరం పేట సంతోష్ (47),కు ఇద్దరు పిల్లలు గోల్డ్ స్మిత్ వ్యాపారం చేస్తుంటాడు. కార్తికేయనగర్‌లో నివసించే పాల వ్యాపారం చేసే సురకంటి మల్లారెడ్డి (54)కు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అదేవిదంగా నాచారం శీరామ్ నగర్ ఎర్రగుంట ప్రాంతానికి చెందిన డైవర్ కల్కూరి రాజు (38) కు ఇద్దరు కుమారులు ఉన్నారు. నాచారం రాఘవేంద్ర నగర్‌కు చెందిన సోమవరం శశి కాంత్ (38) సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఈయనకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మలక్‌పేట్ ముసారం బాగ్ కు చెందిన ఆనంద్ కుమార్ (47), తార్నాక గోకుల్ నగర్ కు చెందిన బ్యాంకు అఫ్ బరోడాలో పనిచేసే టి.వెంకట ప్రసాద్(55) మృతి చెందారు. వీరితో చైతన్యపురికి చెందిన నవీన్ చారీ, నాచారం కార్తికేయ నగర్‌కు చెందిన శ్రీరామ్ బాలకృష్ణ(62)లకు గాయాలై ప్రమాదం జరిగిన పట్టణంలో చికిత్స పొందుతున్నారు.

విద్యార్థులను అభినందించిన ఉపకులపతి

అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త : హిమాచల్ ప్రదేశ్, మనాలి లోని అటల్ బిహారీ వాజ్ పేయ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మోంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్‌లో జరిగిన నేషనల్ సర్వీస్ స్కీమ్ నేషనల్ అడ్వెంచర్ క్యాంప్ 2024 లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఎనిమిది కళాశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ అడ్వెంచర్ క్యాంప్ లో భాగంగా రాక్ క్లయింబింగ్, రివర్ క్రాసింగ్, ట్రెక్కింగ్ తదితర అంశాల్లో విద్యార్థులు తమ ప్రతిభ, సామర్థ్యాలను చాటారు. అందుకుగాను వారందరికీ ప్రతిభా పురస్కార పత్రాలని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు మంగళవారం రాజేంద్రనగర్ వ్యవసాయ వర్సిటీ పరిపాలన భవనంలో పిజె టీఏ ఏ యూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యని కలిసి అభినందించారు. ఉపకులపతి విద్యార్థినీ, విద్యార్థులని అభినందించారు. విద్యతో పాటు క్రీడలలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ వేణుగోపాల రెడ్డి, సైఫాబాద్ కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీచల్లా పాల్గొన్నారు.

పార్కింగ్.. పరేషాన్

-నగరంలో నానాటికీ పెరుగుతున్న తిప్పలు..

-అస్తవ్యస్తంగా మారుతున్న ట్రాఫిక్ నిర్వహణ

-ఫ్లైఓవర్ల కింది ప్రాంతాన్ని వినియోగిస్తే ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త మహానగరంలో ఎటు వెళ్లాలన్నా టెన్షన్.. ఏ సమయంలో అయినా నరకమే.. కారణం ట్రాఫిక్.. నగరంలో కోటికి దగ్గరవుతున్న వాహనాలతో పాటు ఇతర ప్రాంతాలనుంచి వచ్చిపోయే వాటికి అనుగుణంగా సౌకర్యాలు కల్పించకపోవడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. మినిమం స్పీడ్‌తో రోడ్డుపై వెళదామంటే ట్రాఫిక్ జామ్.. బండిని ఎక్కడైనా పార్కింగ్ చేయాలంటే స్థలం ఉండదు.. ఉంటే అడ్డగోలు పార్కింగ్ ఫీజులు.. కనీసం నడిచేందుకు కూడా పుట్‌పాత్‌లు కనిపించవు. ఇక ట్రాఫిక్ సిగ్నళ్లు కొన్ని ఎన్నెన్నో.. ఈ సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు కూడా నిర్వహించారు.

నగరంలో నానాటికీ పెరిగిపోతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. అత్యున్నత స్థాయి అధికారులతో వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం స్వయంగా రంగంలోకి దిగి క్షేత్రస్థాయిలో అధ్యయనాలు చేస్తున్నారు. రాజధానిలోని అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులకు పార్కింగ్ సమస్య ప్రధాన కారణంగా నిలుస్తోంది. దీన్ని పరిష్కరించడానికి మల్టీ లెవల్ పార్కింగ్‌లాట్స్ సహా అనేక అంశాలను పరిశీలిస్తున్నాయి. ఆర్థిక భారం, సమయాభావంతో కూడిన వీటికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే ఊరట లభించనుంది. అలాంటి వాటిలో కీలకమైనవి ఫ్లైఓవర్ల కింది భాగంలో ఉన్న స్థలం మార్పిడి కీలకమైంది.

వద్దెనిమిదేళ్ల క్రితమే జీవో...

నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడానికి నో పార్కింగ్స్‌లో వాహనాలు నిలుపడం కూడా ప్రధాన కారణమన్నది దాదాపు రెండు దశాబ్దాలుగా అధికారులు చెప్తున్న అంశమే. అనేక వాణిజ్య సముదాయాలు, దుకాణాలకు సరైన పార్కింగ్ వసతులు లేవు. ఉన్నవి సైతం కమర్షియల్ స్పేస్‌లుగా మారిపోతున్నాయి. దీంతో వాటికి వచ్చిన వినియోగదారులంతా రోడ్లపైనే తమ వాహనాలను ఆవుతున్నారు. ఫలితంగా ఆయా రోడ్లలో భారీ ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఈ విషయాన్ని గమనించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ద్వారా 2008లో జీవో నెం.86 జారీ చేసింది. నగరంలోని వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థలకు పార్కింగ్ స్థలాలు ఎంతశాతం ఉండాలన్నది ఇందులో ఇందులో స్పష్టంగా పేర్కొన్నారు. సినిమా హాళ్లకు, మల్టీప్లెక్స్‌లకు మొత్తం విస్తీర్ణంలో 80 శాతం, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, సినిమా హాళ్లు తదితరాలకు 40 శాతం పార్కింగ్ స్థలం తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే చర్యలు తీసుకోవాలి.

ఆ ప్రతిపాదన నేటిది కాదు...

ఈ పార్కింగ్ సమస్య పరిష్కారానికి మల్టీ లెవల్ పార్కింగ్ లాట్స్ నిర్మాణం అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో అధికారులు దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతున్నారు. అయితే ఇలాంటి ప్రతి పాదనలు నగరానికి కొత్త కాదు. ఇప్పటికే ఒకటి అందుబాటులో ఉండగా.. మరోటి నిర్మాణదశలో ఉంది. జీహెచ్ఎంసీ అధికారులు 2010 లోనే రోబో టెక్ పార్కింగ్ టవర్స్ నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. సికింద్రాబాద్‌లోని పాస్‌పోర్టు కార్యాలయం, పాతబస్తీలోని ఖిల్వత్, కూకట్‌పల్లి, ప్యారడైజ్, ఎంజీ రోడ్, కోఠి, ఘాన్సీ బజార్లో ఏడు నిర్మించాలని అధ్యయనం కూడా చేశారు. 30-40 గజాల స్థలంలోనే వివిధ అంతస్తుల్లో 40 కార్లు పార్కింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఓ విదేశీ సంస్థతో సంప్రదింపులు జరిపి, పీపీపీ పద్ధతిలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో రోబోటిక్ వ్యవస్థను అనుసంధానించాలని యోచించారు. అక్కడితో ఆ ఫైలు ఆటకెక్కేసింది.

ఇందిరాపార్కు టు ఆర్టీసీ క్రాస్ రోడ్డు ఫ్లైఓవర్ కింద ఖాళీ స్థలం చాలా ఉంది. దీంతో చాలా మంది కార్లను ఇలా పార్కు చేస్తున్నారు. దీని వల్ల ఈ ఏరియాకు వచ్చే వారికి కార్ పార్కింగ్ సమస్య తీరుతోంది.బషీర్‌బాగ్ ఫ్లైఓవర్ కింద సుందరీకరణ పేరుతో మొక్కలు నాటి ఇనుప ఫెన్సింగ్ వేశారు. దీంతో ఫ్లైఓవర్ కింద పార్కింగ్ సాధ్యంకాక వాహనదారులు ఇలా.. ఫ్లైఓవర్ కింద ఎడ్జ్‌లో నిలువుగా వాహనాలను పార్క్ చేసి వెళ్తున్నారు. ఇక కార్ల పార్కింగ్‌కు ఇక్కడ అవకాశమే లేదు. దాదాపు నగరంలోని చాలా ఫైఓవర్ల వద్దా ఇదే పరిస్థితి ఉంది.

ఫ్లైఓవర్ కింది ప్రదేశాలను వినియోగిస్తే..

పార్కింగ్ సమస్యకు తక్షణ పరిష్కారంగా కొన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం కనిపిస్తోంది ఫ్లైఓవర్ల కింద ఉన్న ప్రాంతాలను పార్కింగ్ ప్రాంతాలుగా మార్చాలన్నది ఇందులో కీలకమైంది. నగరంలో భారీగా అందుబాటులోకి వచ్చిన ఫ్లైఓవర్లలో అత్యధికం వాణిజ్య ప్రాంతాల్లో ఉన్నాయి. ప్రస్తుతం వీటి కింద ఉన్న ప్రాంతాన్ని పార్కులుగా, గార్డెన్లుగా సుందరీకరించారు. అయితే సుందరీకరణ కంటే మౌళిక వసతులు కీలకమని నిపుణులు చెప్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఫ్లైఓవర్ల కింద ఉన్న స్థలాలు ద్విచక్ర, తేలికపాటి వాహనాల పార్కింగ్స్ మారిస్తే ఉత్తమం అని సూచిస్తున్నారు. కొన్ని మార్పు చేర్పులతో, తక్కువ ఖర్చుతో వీటిని అందుబాటులోకి తీసుకురావచ్చని సూచిస్తున్నారు. నాయిని నర్సింహ్మారెడ్డి స్టీల్ బ్రిడ్జ్ కింది భాగం ఇలా ఉపయోగపడుతోంది. ఈ పార్కింగ్ ప్రాంతాలను ఉచితంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం లేదు. నిర్ణీత మొత్తం రుసుము వసూలు చేసినా జీహెచ్ఎంసీకి ఆదాయం, కొందరికి జీవనాధారం అవుతుంది. పోలీ సులకు జరిమానాలు చెల్లించడం, భద్రత లేని ప్రాంతంలో వాహనం పెట్టడం కంటే ఇలా పార్కింగ్ రుసుము చెల్లించడానికే వాహన చోదకుడు మొగ్గు చూపుతాడని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. యదేచ్ఛగా సాగుతున్న రెన్యువల్... వాణిజ్య సముదాయాలు. సినిమా హాళ్లు, కేఫ్‌ల యజమానులకు ప్రతి ఏడాది జనవరి నుంచి డిసెంబరు వరకు పోలీసులు లైసెన్స్ జారీ చేసే విధానం గతంలో ఉండేది. సుదీర్ఘకాలం గ్యాప్ తర్వాత మళ్ళీ ఈ విధానాన్ని పునరుద్ధరిస్తున్నారు. అయితే జీహెచ్ఎంసీ అధికారులు ఇచ్చే ట్రేడ్ లైసెన్సు కారీ, రెన్యువల్ ప్రక్రియలు నిరంతరాయంగా సాగుతూనే ఉన్నాయి. రెన్యువల్ చేసే సమయంలో ఈ అధికారులు వాటివల్ల ఏదైనా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయా? అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు.

మీసేవ కేంద్రాలకు పరుగులు

-కేంద్రాల వద్ద నెలకొన్న రద్దీ

-పలు కేంద్రాల్లో సాంకేతిక లోపాలు...అధిక చార్జీల వసూల్

ఉప్పర్‌పల్లిలో ఓ మీసేవ కేంద్రం వద్ద రద్ధీ దృశ్యం

అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త : గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పలువురు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం నూతన రేషన్ కార్డులో పేర్ల నమోదును ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఓ ప్రకటన జారి చేయడంతో రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పోర్టల్ మీ సేవ కేంద్రాలలో అందుబాటులోకి వచ్చింది.దింతో స్థానిక ప్రజలు మీసేవ కేంద్రాలకు పరుగులు తీయడంతో నగరంలోని పలు మీ సేవ కేంద్రాలు ప్రజలతో కిటకిటలాడుతున్నాయి.మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పర్‌పల్లి పిల్లర్ 179 దగ్గర ఉన్న ఓ మీసేవ కేంద్రానికి రేషన్ కార్డు కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవడానికి రావడంతో రద్ధీ నెలకొంది.దీంతో వారు గంటల కోద్ది క్యూలైన్‌లో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.రేషన్ కార్డు దరఖాస్తు కోసం కుటుంబ సభ్యుల ఆధారు కార్డుతో పాటు ఇంటి విద్యుత్తు బిల్లు తప్పనిసరి తీసుకెళ్లాలి.రేషన్ కార్డు దరఖాస్తు కోసం రూ.50 మాత్రమే స్వీకరించాల్సి ఉండగా కొందరు ఇదే అదనుగా అధిక చార్జీలు వసూల్ చేస్తున్నట్లు తెలుస్తుంది.అదేవిధంగా మరికొన్ని కేంద్రాల వద్ద సాంకేతిక లోపాలు తలెత్తడంతో గంటల కొద్ధి నిరీక్షించాల్సి వస్తుంది.

మళ్లీ దరఖాస్తు చేయనక్కర్లేదు :

రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలన,కులగణన,ప్రజవాణిలో దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ అధికారులు వెల్లడించారు.ప్రజాపాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని కాబట్టి వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన పని లేదని పేర్కొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజలు సహకరించాలి

అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త : కుష్టువ్యాధి నిర్ధారణ, నిర్మూలనకు ప్రజలు అందరూ సహకరించాలని శివరాం పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డి పి ఏం ఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరీ తెలిపారు. మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో మార్కండేయ నగర్ ప్లాస్టిక్ కంపెనీలో కార్మికులకు, స్థానికులకు స్పర్శ లేని మచ్చలు కుష్టువ్యాధి కావచ్చు అనే అంశంపై మంగళవారం అవగాహన కల్పించారు. అదేవిదంగా వారిచే ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మైక్రో బ్యాక్టీరియాలెప్రె అనే క్రిమి వల్ల వచ్చే కుష్టువ్యాధి ఇతర అంటు వ్యాధుల్లాంటిదని, కుష్టువ్యాధి నిర్ధారణ అయ్యాక, చికిత్స సక్రమంగా తీసుకుంటే ఏ దశలో ఉన్నా పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా నివారణపొంది, సామాజిక జీవనం గడపవచ్చని తెలిపారు.ఈ చికిత్స అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా లభిస్తాయని చెప్పారు. శరీరంపై పాలిపోయిన, ఎరుపు లేదా రాగి వర్ణంగల, స్పర్శ లేని మచ్చలుంటే మీ ఇంటి దగ్గరకు వచ్చి సర్వే నిర్వహిస్తున్న సామాజిక ఆశ కార్యకర్తలకు చెప్పి వ్యాధి నిర్ధారణలో సహకరించి, కుష్ఠు వ్యాధి రహిత సమాజానికి చేయూత నివ్వండని ప్రజలను కోరారు. అదేవిదంగా వ్యాధిని ఆరంభ దశలో గుర్తించి చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా నివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మార్కండేయ నగర్ ఆశవర్కర్ మంగ పాల్గొన్నారు.

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

సోమాజీగూడ ప్రెస్ క్లబ్‌లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాచం సత్యనారాయణ గుప్త తదితర సభ్యులు

అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త : బిజెపి వ్యవస్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి జిల్లా సెక్రెటరీ కొమురయ్య పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ కిరణ్ చారి ప్రణాభక్త సమాజం అధ్యక్షులు నరసింహ అశోక్ బర్ల మల్లారెడ్డి జయానాంద్ రెడ్డి జగన్ శశికాంత్ శర్మ శేఖర్ పొట్ట హరినాథ్ రాజు పైల్వాన్ ఉమా విజయ్ రావత్ గురుప్రీత్ సింగ్ సంతోష్ శివ రాజ్ గౌడ్ బి సతీష్ ఎస్ శ్రీనివాస్ సందీప్ ఎస్ అశోక్ ఎల్ వెంకటేష్ రాము పి సుధాకర్ రెడ్డి కాడమ్ నర్సింగ్ శేఖర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కొనసాగుతున్న దాడులు

అత్తాపూర్ ఫిబ్రవరి11,ప్రభాతవార్త : ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల పై రవాణా శాఖ అధికారుల దాడులు కొనసాగుతున్నాయి.నిబంధనలు ఉల్లంఘిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై అధికారులు ప్రత్యేక ఫోకస్ పెట్టారు.రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు మంగళవారం ఆరంఘర్, శంషాబాద్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను అధికారులు తనిఖీలు చేశారు.ఈ మేరకు రాష్ట్ర టాక్స్ కట్టకుండా చెలామణీ అవుతున్న ప్రైవేటు ట్రావెల్స్ మాఫియా పై కోరడా ఝూలిపించారు.తెలంగాణ బార్డర్ లో అధికారుల కళ్లు గప్పి నగరానికి వచ్చే పలు ట్రావెల్స్ బస్సులు రాష్ట్రానికి ట్యాక్స్ రూపంలో గండి కొడుతుండడంతో 10 బస్సులు సీజ్ చేసి సీజింగ్ యార్డ్ కు తరలించారు.నవంబర్ ట్రావెల్స్, సుగుణ ట్రావెల్స్, ఎస్ఆర్టీ ట్రావెల్స్, వినాయక ట్రావెల్స్, సాయి దుర్గా ట్రావెల్స్, ఈస్ట్ వెస్ట్ ట్రావెల్స్, అనంత ట్రావెల్స్ కు చెందిన బస్సులను సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు నిబంధనలను ఉల్లఘించి ప్రైవేట్ బస్సులను నడిపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఐటి కారిడార్‌లో హెరాయిన్ విక్రయం

-ఇద్దరు అరెస్టు - 41 గ్రాముల హెరాయిన్ స్వాధీనం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త వెస్ట్ బెంగాల్‌లో తక్కువ ధరకు హెరాయిన్ తీసుకు వచ్చి నగరం లోని ఐటి కారిడార్‌లో విక్రయిం చేందుకు ప్రయతి న్నించిన ఇద్దరి ని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుం చి 41 గ్రాముల హెరాయిన్ ను స్వాధీ నం చేసుకున్నా రు. శేరిలింగం పల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం... వెస్ట్ బెంగాళ్ రాష్ట్రం మల్దా జిల్లాకు చెందిన ఎస్‌కె.నసీముల్(27) బ్రతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చి నానక్ రాంగూడలో నివాసం ఉంటూ స్థానికంగా కూలి పనులు చేస్తున్నాడు. నగరంలో మదక ద్రవ్యాలకు డిమాండ్ ఎక్కువగా ఉందంటూ తన సొంత రాష్ట్రంలో ఉండే స్నేహితుడు ఎస్‌కె.అలియాల్(28)కు చెప్పాడు. దీంతో అలియాల్ వెస్ట్ బెంగా ల్‌లోని మాల్దా పరిధిలో 1500 రూపాయలకు గ్రాము చొప్పున హెరాయిన్‌ను కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చాడు. నగరానికి తీసుకు వచ్చిన హెరాయిన్‌ను నసీముల్‌కు ఇచ్చి ఐటి కారిడార్ పరిధిలోని ఐటి ఉద్యోగులు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీలకు గ్రాముకు 5వేల రూపాయల చొప్పున విక్రయించాలని పథకం వేశారు. కాగా విశ్వసనీయ సమాచారం అందుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసు లు ఐటి కారిడార్‌లో హెరాయిన్ వి క్రయించేందుకు ప్రయత్నిస్తున్న నసీముల్, అలియాల్‌లను సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వీరిని తనిఖీ చేయగా, వీరి వద్ద నుంచి 41 గ్రాముల హెరాయిన్ లభించింది. దీంతో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్న శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసుకున్న శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న కాచం సత్యనారాయణ గుప్త తదితర సభ్యులు

గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో గ్రేటర్ కమిషనర్ ఇలంబర్తి పర్యటన

-త్రిపుల్ఐటి జంక్షన్ ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులతో సమీక్ష

అధికారులతో కలిసి ఐటి కారిడార్‌లో పర్యటిస్తున్న గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి

గచ్చిబౌలి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం బల్దియా కమీషనర్ ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌లు మంగళవారం పర్యటించారు. శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో కొనసాగుతున్న రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులను వివిధ విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఐటి కారిడార్ పరిధిలోని త్రిపుల్ఐటి జంక్షన్, గచ్చిబౌలి జంక్షన్, రాడిసన్ జంక్షన్ల వద్ద చేపడుతున్న రహదారుల విస్తరణతో పాటు సుందరీకరణ పనులను పరిశీలించారు. హెచ్ సిటీ పథకంలో భాగంగా గచ్చిబౌలి త్రిపుల్ఐటి జంక్షన్ వద్ద నూతనంగా చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలను ప్రాజెక్టు విభాగం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఐటి కారిడార్ పరిధిలోని జంక్షన్ల అభివృద్ధి కోసం చేపడుతున్న పనుల వివరాలను గ్రేటర్ కమీషనర్‌కు వివరించారు. అనంతరం గ్రేటర్ కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఐటి కారిడార్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న జంక్షన్ల సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా జంక్షన్లను అభివృద్ధి చేయాలని, ట్రాఫిక్ రద్దీ లేకుండా వాహనాలు సులువుగా ముందుకు సాగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విస్తరణ పనుల సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా, వాహనదారులకు అసౌకర్యం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. త్రిపుల్ ఐటి జంక్షన్‌లో హెచ్ సిటీ పథకంలో భాగంగా నూతనంగా చేపట్టనున్న ఫ్లైఓవర్ నిర్మాణం, అండర్‌పాస్ నిర్మాణం కోసం ఆస్థుల సేకరణ, ట్రాఫిక్ మళ్లింపు తదితర అంశాలపై ప్రాజెక్టు విభాగం అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ ఐటి సంస్థలు ఉన్న గచ్చిబౌలి ఐటి కారిడార్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా జంక్షన్ల విస్తరణ, సుందరీకరణ చేపట్టాలని, వాహనదారులకు భవిష్యత్తులో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిపి జోయల్ డేవిస్, ప్రాజెక్టు సిఈ భాస్కర్‌రెడ్డి, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డితో పాటు పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అసైన్డ్ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేత..

-పరంపరంగా కొనసాగుతున్న కూల్చివేతలు..

కూల్చివేసిన అక్రమ కట్టడాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే 334 అసైన్డ్ భూములలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై బాచుపల్లి మండల రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. అసైన్డ్ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మ

నిండుకుండలా రంగనాయకసాగర్ కాలువ

పరవశించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

చిన్నకోడూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : మండలంలోని సలేంద్రీ గ్రామ శివారులో రంగనాయకసాగర్ కాల్వ నిండుకుండలా గోదావరి జలాలతో ప్రవహిస్తుండడంతో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మంగళవారం పరిశీలించి పరవశించిపోయారు. రాష్ట్రం ఏర్పడక ముందు ఈ ప్రాంతంలో చుక్క నీరు లేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు నిర్మించుకోవడంతో ఈ ప్రాంతంలో గోదావరి జలాలు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పారుతుండడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మండుటెండల్లోనూ రంగనాయక సాగర్ ద్వారా పంటలకు కాల్వల ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. అంతకుముందు మండల పరిధిలోని అల్లీపూర్‌లో బిఆర్ఎస్ యువజన నాయకులు కామ శ్రీనివాస్ చెల్లెలు వివాహం సందర్భంగా పలు కుటుంబాలను సందర్శించి నూతన వధువరులను ఆయన ఆశీర్వాదించారు. ఆయన వెంట పార్టీ నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, కీసర పాపయ్య, ములకల కనకరాజు, కాముని ఉమేష్‌చంద్ర, కొండం రవీందర్‌రెడ్డి, కాల్వ ఎల్లయ్య, జంగిటి శ్రీనివాస్, ఆవుదుర్తి మహేందర్, సింగిరెడ్డి వినయ్‌రెడ్డి, కొత్త శంకర్, మెట్టుపల్లి,సలేంద్రి రైతులు తదితరులు పాల్గొన్నారు. ఆయన మెట్టుపల్లిలో సన్‌ఫ్లవర్ పంటను పరిశీలించి రైతులతో ముచ్చటించారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

మిరుదొడ్డి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎంగా దార అవంతిక, డిఈవోగా అరె నారాయణరావు, ఎంఈవోగా ప్రదీప్, ఎస్ఓగా అభిలాష్, ఉపాధ్యాయులుగా పూజ, శృతి, దేవి, అశిత్ర, క్రీతిక, హారిక, విజయ,ప్రీతి, అలకనంద, సాత్విక్, మల్లికార్జున్, హర్షిత్, ప్రశాంత్, విఘ్నేష్, శ్రీహర్ష, భానుప్రసాద్, రామ్‌చరణ్, అశ్విత్, యశ్వంత్ తదితరులు వ్యవహరించారు. కార్యక్రమాన్ని మండల విద్యాధికారి ప్రవీణ్‌బాబు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, శ్రీదేవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎఎస్ఐ

అక్కన్నపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : జీవితంలో విద్యార్థి దిశ చాలా ముఖ్యమైనదని,విద్యార్థులు చెడువ్యసనాలకు దూరంగా ఉండాలని అక్కన్నపేట ఏఎస్ఐ రాంమూర్తి అన్నారు.మంగళవారం మండలంలోని మల్లంపల్లి గ్రామంలోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఏఎస్ఐ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధనకు ప్రయత్నాలు చేయాలన్నారు.మనిషి జీవితంలో విద్యార్థి దిశ ముఖ్యమైనదని,ఈ సమయంలో చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని లేదంటే జీవితాంతం ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా, షీటీమ్ బృంధం సదయ్య,ప్రశాంతి,కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేద్దాం

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

కొమురవెల్లి, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పోసాన్‌పల్లిలో మంగళవారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్తు పార్టీని మరింత బలోపేతం చేద్దామన్నారు. పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రంలో పార్టీ నాయకులు కాగిత శ్రీనాథ్‌రెడ్డి, సానాది భాస్కర్, లింంగపల్లి కనకరాజు, వెంకి కనకయ్య, పంజాల మల్లేశం, జంగని రవి, ఎర్పుల రాజు,తురాయి నవీన్, ఎంటే శ్రీనివాస్, బొచ్చు ఎల్లయ్య యాదవ్, రాగం ప్రభాకర్, ఎరుపుల కృష్ణ, జనగాం శ్రీకాంత్, బుడిగే అశోక్, ములుగు బద్దిరాజు, పుట్ట రమేష్, కిరణ్, చింతల రమేష్, గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

-మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య

ఇంటి పన్ను రశీదు అందజేస్తున్న కమిషనర్ గోల్కొండ నర్సయ్య

గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త): ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య కోరారు. మంగళవారం పట్టణంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించడంతో పాటు బకాయి ఉన్న ఇంటి పనులను వసూలు చేయించడం జరిగింది. అలాగే 14వ వార్డులో త్రాగునీటి సరఫరా పైపు మరమ్మతు పనులను, 16వ వార్డులో కల్వర్టులను పరిశీలించారు. తడి, పొడి చెత్తను వేరుచేసే విధానాన్ని ప్రజలకు తెలియజేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ఏ.రవీందర్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల లిస్టును పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

నర్సాపూర్ ఫిబ్రవరి 11. ప్రభాతవార్త : ఎమ్మెల్సీల ఓటర్ల లిస్టును బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ పరిశీలించారు. మంగళవారం నర్సాపూర్లో బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ లిస్ట్ లను పరిశీలించారు. అనంతరం ఓటర్ లిస్ట్ లను పరిశీలించి ఇన్చార్జి లకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీలు నారాయణరెడ్డి, నాగేష్ గౌడ్, బీజేవైఎం శక్తి కేంద్రం ఇంచార్జి శ్యామ్ గౌడ్, బిజెపి నాయకులు పోతురాజు అనిల్, నర్సాపూర్ పట్టణ బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల లిస్టును పరిశీలిస్తున్న వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే

స్థానిక ఎన్నికలు నిర్వహించాలి : తన్నీరు హరీష్‌రావు

నంగునూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నంగునూర్ మండలం కొనాయిపల్లిలో మంగళవారం శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో హరీష్‌రావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కొనాయిపల్లిలో వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కెసిఆర్‌కు కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం ఇష్టమన్నారు. కెసిఆర్ రూ.3 కోట్ల 60 లక్షలతో దేవాలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని చెప్పారు. జనవరి 26కు రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా ఇస్తానని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు పది మందికి కూడా అందలేదన్నారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అందుకే ఇతర రాష్ట్రాల ఎన్నికల్లో ఓడగొట్టారని తెలిపారు. ఫిబ్రవరి 11న ప్రామిషన్ డే ఈ ప్రామిస్ డే సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

ఆయనవెంట పార్టీ నాయకులు గుండు భూషేష్, వెంకటరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సోమిరెడ్డి, మల్లయ్య, లింగంగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న హరీష్‌రావు

పాత పంటల జాతరకు సిరి దాన్యాలతో తరలివస్తున్న రైతులు (ఫైల్ ఫోటో)

కాడెడ్లబండిని సుందరంగా అలంకరించి ఊరేగిస్తున్న దృశ్యం (ఫైల్ ఫోటో)

సిరిధాన్యాలతోనే రైతు లోగిళ్లలో సిరి!

జీవ వైవిధ్యం తో సాగుకు జవజీవాలు

పాపన్నపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: ఆరోగ్యం కోసం ఆహారం, ఆహారం కోసం వ్యవసాయం ఒకే పంట పండించడం అనర్థదాయకం. సిరి ధాన్యాలు, పప్పు ధాన్యాలు, నూనె గింజల పంటలను ఒకే పొలంలో పక్క పక్కనే కలిసి సాగు చేయాలి. జీవ వైవిధ్యంతోనే సాగుకు జవజీవాలు చేకూరుతాయని వ్యవసాయ కృషి విజ్ఞాన శాస్త్రవేత్త రవి చెబుతున్నారు

పునాస ధాన్యాల సాగు ఎలా...

సిరి ధాన్యాలైన కొర్రలు, సామలు అరికెలు, అండు కొర్రలు,ఉరలను ఆహారంగా తీసుకుంటే ఆరోగ్యం తమ ఆదీనంలోనే ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్ కల్, జహీరాబాద్, రాయికోడ్, ఝరాసంగం, మొదుగంపల్లి, కోహీర్, అల్లాదుర్గం, వట్టిపల్లి తదితర మండలాల్లో రైతులు పాత పంటలను (సిరి ధాన్యాలు) సాగుచేసుకుంటూ వస్తున్నారు. జహీరాబాద్ పట్టణంలోని డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినం రోజున 25 సంవత్సరాలుగా పాత పంటల జాతరను నిర్వహిస్తూ పాత పంటల ప్రాముఖ్యతపై రైతులకు వివరిస్తూ వస్తున్నారు.

మిశ్రమ సాగుతో దిగుబడి బాగు...

మిశ్రమ పంటల సాగుతో రైతులు అధిక దిగుబడిని పొందే అవకాశాలు ఉంటాయి. రైతులు వ్యవసాయ భూమిలో 20 శాతం అడవిని, 80 శాతం పంటలను పండించుకోవాలి. సాగుకు ఎంపిక చేసుకున్న పొలంలో 60 శాతం విస్తీర్ణంలో కొర్రలు, సామలు, ఆరికెలు, తైదలు,అండు కొర్రలు, ఊదలు 30 శాతం విస్తీర్ణంలో కంది, పెసర, వేరుశనగ, మినుములులాంటి పప్పు ధాన్యాలను 10 శాతం విస్తీర్ణంలో నువ్వులు, కుసుమలు, వేరుశనగ లాంటి నూనె గింజలను పక్కపక్కనే సాగు చేసుకోవాలి.

మెట్ట..సిరి ధాన్యానికి దిట్ట...

సిరి ధాన్యాలైన కొర్రలు, అరికెలు, సామలు, తైదలు, అండకొర్రలు, ఊదలకు అంతగా సారవంతం కాని మెట్ట భూములు అనుకూలంగా ఉండటమే కాకుండా నాలుగు వర్షాలు కురిస్తే సాగుకు పెద్దగా నీరు అవసరం ఉండదు. ఒక్క కిలో సిరి ధాన్యాల పంటలకు 300 లీటర్ల నీరు సరిపోతుందని వ్యవసాయ శాస్త్రవేత్త రవి, మండల వ్యవసాయ అధికారి నాగ మాధురి సూచిస్తున్నారు. నీటి వనరులు లేని భూములతో పాటు తక్కువ నీటితో సాగుకు ప్రధాన ఆహార పంటలుగా పునాస ధాన్యాలను పండించడమే మేలని ప్రతి రైతు గ్రహించాల్సిన అవసరం ఉంది.

మోనో కల్చర్ విడి విశ్రమ సాగు చేయాలి...

పాలం మొత్తం ఒకే రకం పంటను పండించడం కంటే మిశ్రమ పంటల సాగువైపు రైతులు పరుగులు పెట్టాల్సిన అవసరం ఉంది. ఒకే పంటను సాగు చేస్తే సిరి ధాన్యాలకు కూడా కత్తెర పురుగు తెగులు సోకే అవకాశాలు ఉంటాయి. కత్తెర తెగులు నివారణకు సీతాఫలం ఆకులు, నువ్వులు, గోంగూర (పుండికూర), వేరుశెనగలాంటి పంటలను మిశ్రమ పంటలుగా సాగు చేసుకోవాలి. ఒకే పంటను సాగు చేసుకుంటే ఒక పురుగు నివారణ అయినా మరొక పురుగు పంటకు సోకుతుంది. అందుకు రైతులు మిశ్రమ పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వడం లాభదాయకమని చెప్పడం అతిశయోక్తి కాదు...

పోలీసులు స్వాధీనం చేసుకున్న జెసిబిలు

ఇసుక ఫిల్టర్ స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

రూ.6 కోట్ల విలువగల ప్రాపర్టీ సీజ్.. పోలీసుల అదుపులో 32 మంది

సంగారెడ్డి బ్యూరో ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : సంగారెడ్డి మండలం ఇస్మాయిల్‌ఖాన్‌పేట్,బ్యాతోల్ గ్రామశివారులలో నిర్వహిస్తున్న అక్రమ ఇసుక ఫిల్టర్ లపై మంగళవారం జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి రూ. 6 కోట్ల విలువగల ప్రాపర్టీని సీజ్‌చేసి 2 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. కొంత మంది ఆక్రమార్కులు ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసుకొని, భూసారాన్ని తగ్గించే విధంగా మట్టిని తవ్వి, అందులోంచి ఇసుకను వడకడుతూ అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని, జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్పెషల్ పార్టీ టీమ్స్ రెండు బృందాలుగా ఏర్పడి ఇస్మాయిల్ ఖాన్ పేట్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ దాడులలో ఇస్మాయిల్ ఖాన్ పేట్ గ్రామ శివారు లో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3ఇటాచీలు, 2 జేసీబీలు, 5 ట్రాక్టర్, ట్రాలీ, 10ట్రాక్టర్ ఇంజెన్స్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3ఇటాచీలను, సీజ్ చేయడంతో పాటు మొత్తం 32 మందిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

బైండోవర్ ఉల్లంఘించిన

మహిళకు రూ. 50వేల జరిమానా

హుస్నాబాద్ రూరల్, అక్కన్నపేట, ఫిబ్రవరి 11,ప్రభాతవార్త

బైండోవర్ ఉల్లంఘించిన మహిళకు మంగళవారం రూ.50వేలు జరిమానా విధించినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ ఎక్సైజ్ పరిధిలోని అక్కన్న పేట మండలం కుందనవానిపల్లికి చెందిన బానోతు సుగుణ గతంలో గుడుంబా తయారు చేయడంతోపాటు అమ్మకాలు సాగిస్తూ పట్టుబడడంతో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామన్నారు. అయితే మరోసారి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడనని చెప్పి వెల్లి మళ్లీ గుడుంబా అమ్ముతూ పట్టుపడ గా బైండోవర్ ఉల్లంఘించిన విషయంలో అక్కన్నపేట తహసీల్దార్ ముందు హాజరుపరచగా తహసీల్దార్ అనంతరెడ్డి ఆదేశాల మేరకు ఆమెకు రూ. 50 వేలు జరిమానా విధించినట్లు చెప్పారు. ఎక్సైజ్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారుచేసినా, విక్రయించినా, బెల్లం పటికలు సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై పిడి యాక్టు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు రూప దామోదర్,సిబ్బంది పాల్గొన్నారు.

రంగరాజన్‌ను పరామర్శించిన బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు

గజ్వేల్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త): చిలుకూరి బాలాజీ ఆలయ అర్చకులు రంగరాజన్‌పై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని గజ్వేల్ బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం అర్చకులు రంగ రాజన్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్చకుడి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గజ్వేల్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దేశపతి శంకరశర్మ, కార్యదర్శి రవీందర్‌రావు, కోశాధికారి విటాల కృష్ణమూర్తిశర్మ, చాడనందబాలశర్మ, యువ వాహిని అధ్యక్షులు సాయికృష్ణశర్మ, కార్యదర్శి నందగిరి శ్యాంప్రసాద్ శర్మ, కోశాధికారి రఘు,మురళీమోహన్‌శర్మ, విశ్వేశ్వరరావు,సభ్యులు పాల్గొన్నారు.

రిజర్వేషన్‌ల పెంపుతో బిసిలకు ప్రాధాన్యం

-తారుమారు కానున్న నాయకుల తలరాతలు.. పార్టీ శ్రేణుల్లో చిగురిస్తున్న ఆశలు.. చౌటకూరు జడ్పీటిసి స్థానం

చౌటకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనెకబడిన తరగతులు (బీసీ)లకు రిజర్వేషన్ల పెంపుతో పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో మరింత ప్రధాన్యాత పెరుగునంది. చట్టపరంగా రిజర్వేషన్లు పెంచడానికి అవకాశం లేకపోయిన్నటికి అధికార కాంగ్రెస్ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ ప్రకటించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆశలు చిగురిస్తున్నాయి. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేస్తామంటూ ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు సంసిద్ధత వ్యక్తం చేయలేకపోయిన్నటికీ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా పోటీ చేసేందుకు అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో బిసిల జనాభా అత్యధిక శాతం ఉన్నట్లు కుల గణన ద్వార తేలడంతో రానున్న సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల్లో బీసీలకు అత్యధికులు పోటీకి సిద్ధమవుతున్నారు. 2019లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పుల్‌కల్ మండలంలోని 34 గ్రామ పంచాయితీలకు బిసి-7, ఎస్సీ-7, ఎస్టీ-5, ఒపెన్ కేటగరికి-15 స్థానాలు రిజర్వు అయ్యాయి. కాగా 15 ఎంపిటిసి స్థానాలకు బిసి-3, ఎస్సీ-3, ఒపెన్ కేటగిరికి-8 స్థానాలను కేటాయించగా జడ్పీటిసి స్థానం ఓసి మహిళకు రిజర్వు చేశారు. తాజాగా ఆయా పార్టీలు బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు జరిపితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిల ప్రతినిధ్యం భారీగా పెరిగే అవకాశాలు ఉంటాయి. బిసిలకు రిజర్వేషన్ల పెంపుదలతో ఇతర కేటగిరీలకు చెంఇన నాయకుల తలరాతలు తారుమారు కానున్నాయి. ఎపేదళ్ల పాటు రిజర్వేషన్‌లు యదావిధిగా ఉంటాయని గతంలో ప్రకటించినా మళ్లి తాము పోటీ చేయవచ్చనుకున్న నాయకుల ఆశలు అడియాశాలు కానున్నాయి.

చౌటకూరులోని ప్రజాపరిషత్ కార్యాలయం

జడ్పీటిసి స్థానం చౌటకూరు...

చౌటకూరు మండలంగా అవతరించడంతో జడ్పీటిసి స్థానం కొత్తగా ఏర్పడినట్లయింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో చౌటకూరు జడ్పీటిసి స్థానానికి ఎన్నికలు జరుగనున్నాయి. మండలంలో 15 గ్రామ పంచాయితీలు, 6 ఎంపిటిసి స్థానలతో పాటు జడ్పీటిసి స్థానానికి తొలిమారు కొత్త మండలంలో ఎన్నికలు జరుపుతారు. ఆయా పార్టీల నుంచి నాయకులు పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రిజర్వేషన్‌లు తేలాల్సి ఉండటంతో ఏ స్థానం ఎవరికి రిజర్వు అవుతుందో అని ఆశావాహులు సందిగ్దంలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ ఆఫీస్ సమీపంలోని బురుజు రోడ్డులో గల సురభి మల్టిస్పెషాలిటి ఆసుపత్రిలో మంగళవారం ఉచిత ఫైబ్రోస్కాన్ ఉచిత వైద్య శిబిరం(లివర్ స్కాన్) డాక్టర్ శివరామాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా రూ.5 వేల విలువ చేసే లివర్ స్కాన్ పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ అయితా శివ వివరించారు. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు. ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నిషియన్ ప్రవీణ్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది మహేందర్, కమలాకర్, మల్లేశం, సంపత్, రేఖ,అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సేవ చేయడమే క్లబ్ లక్ష్యం

సిద్దిపేట అర్బన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : అలయన్స్ క్లబ్ సిద్దిపేట స్నేహ క్లబ్ అధ్యక్షులు పోకల సూర్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులు చోల్లెటి నాగభూషణం దంపతుల సహకారంతో మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద వధువుకు మంగళవారం పుస్తెమట్టెలు, పెళ్లి చీర, పసుపు, కుంకుమ, గాజులు, బియ్యం అందించారు. పేదలకు సేవ చేయడంలో అలయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ అత్మ రాములు అన్నారు. కార్యక్రమంలో చెల్లెటి నాగభూషణం, వైస్ గవర్నర్ సోమశివకుమార్, డైమండల్ క్లబ్ అధ్యక్షులు కాచం చంద్రమౌళి, బాలచంద్రం తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త): ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం పబ్బం గడుపుతుందని జగదేవ్‌పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాయమాటలను ప్రజలు నమ్మి ఓట్లు వేశారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గోస పడుతున్నారని అన్నారు. 420 రోజుల పాలనలో 410 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, రైతు వ్యతిరేక పాలనకు ఇదే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేశామని చెబుతున్నప్పటికీ ఇప్పటి వరకు 50 శాతం రైతులకు కూడా చేయలేదన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వకుండా రైతులను మోసం చేసిందన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 11 (ప్రభాతవార్త): ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ అన్నారు. మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన కొండపోచమ్మ ఆలయం వద్ద పోలీసు కళాబృందంచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రమోహన్ పాల్గొని మాట్లాడుతూ దైవ దర్శనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలని, చైన్ స్నాచింగ్, పిక్ ప్యాకెటింగ్ జరిగే అవకాశం ఉంటుందని, గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మవద్దని అన్నారు. ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకొని గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. మధ్యం తాగి వాహనాలు నడుపవద్దన్నారు. కనువిప్పు కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాలపై పోలీసు కళాబృందం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కళాబృందం బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, ప్రకాష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడితే జరిమానాలు

నర్సాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడితే జరిమానాలు విధించడం జరుగుతుందని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో దుకాణాలను ప్లాస్టిక్ వాడంకపై మున్సిపల్ సిబ్బంది తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడుతున్న దుకాణాలపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం 120 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న మందం ఉన్నటువంటి క్యారీ బ్యాగులు ఏక వినియోగ ప్లాస్టిక్ లను వినియోగించుట పూర్తిగా నిషేధించడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని వ్యాపారస్తులకు మున్సిపల్ సిబ్బంది తెలియజేయడం జరిగింది. ఈ ప్లాస్టిక్ ను అమ్మడం గానీ వాడడం గానీ చేసిన వారిపై 2000 నుండి 10000 వేల వరకు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు.

మాజీమంత్రి హరీష్‌రావును కలిసిన డాక్టర్ ఫహాద్ బిఆర్ఎస్ నేతలు

హరీష్‌రావు ఆర్థిక సహాయంతో డాక్టర్ కోర్సు పూర్తి

-మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన డాక్టర్ ఫహాద్

జహీరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు చేసిన ఆర్థిక సహాయంతో డాక్టర్ కోర్సు(డెంటల్ సర్జన్) పూర్తి చేసుకున్న డాక్టర్ మహమ్మద్ ఫహాద్ మంగళవారం తన్నీరు హరీష్‌రావును కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగా ఉన్న ఫహాద్ డాక్టర్ చదువుకోసం ఇబ్బందులు పడుతున్న విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు నామా రవికిరణ్ అప్పట్లో తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకుపోగా స్పందించిన హరీష్‌రావు ఆర్థిక సహాయం అందచేశారు. హరీష్‌రావు ఆర్థిక సహకారంతో బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ బిడిఎస్ కోర్సులు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించి ముందుగా హరీష్‌రావును కలుసుకుని కృతజ్ఞతలు తలిపి ఆశీర్వనాలు అందుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుఉలు నామ రవికిరణ్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంలో పార్ట్‌టైం లెక్చరర్‌కు అవార్డు

అవార్డు అందుకుంటున్న పార్ట్ టైం లెక్చరర్ మధుర

సిర్గాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని టిజిటి డబ్ల్యూయుఆర్‌జెసి గురుకులంలో పార్ట్‌టైం లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న మధురచౌహాన్ వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ప్రతిభను చాటి అవార్డును సొంతం చేసుకున్నారు. ఇటీవల రెండు రోజులపాటు హైదరాబాద్‌లో జరిగిన ఓ సంస్థ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో పబ్లిక్ స్పీకింగ్ స్కిల్స్, లైఫ్, టెక్నికల్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తదితర నైపుణ్యతపై మధుర శిక్షణ అందుకున్నారు. వ్యక్తిత్వ వికాసంపై నిర్వహించిన సమావేశంలో చురుకైన ప్రదర్శన ఇచ్చి ప్రతిభను చాటుకున్నారు. మధుర ప్రతిభను గుర్తించిన మెంటార్ ద్రోణంరాజు భాస్కరరావు, సుధీర్ బృందం రావూరి, ఇంచార్జి త్రినాథ్ దాసరి, కో-ఆర్డినేటర్ జనార్ధన్‌రెడ్డిలు మధురను ప్రశంసిస్తూ ప్రత్యేకంగా అభినందించారు.

ముగిసిన కుస్తీ పోటీలు

-వెండి బహుమతులు అందచేసిన కాంగ్రెస్ నాయకులు

మల్లయోధుడికి బహుమతులు అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: గ్రామ శివారులోని కొంగ గట్టుపై కొనసాగుతున్న హజ్రత్ పీర్‌గైబ్ సాహెబ్ జాతర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నిర్వహించిన కుస్తీ పోజీలు ప్రజలకు ఆకట్టుకున్నాయి. కుస్తీ పోటీలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్లయోధులు తరలివచ్చి కుస్తీ పడ్డారు. కుస్తీ పోటీలను తిలకించేందుకు ఆయా ప్రాంతాల నుంచి యువకులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఈలలు వేస్తుండగా మల్లయోధులు కుస్తీ పడ్డారు. కుస్తీ పోటీల్లో ప్రతిభ చాటిన మల్లయోధులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిరేదార్ శ్రీనివవాస్ రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి 11 తులాల చొప్పు వెండి కడియాలు, న్యాల్‌కల్ సొసొటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, మండలంలోని మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతి రెడ్డి, పెద్దగొల్ల జగన్నాథ్, పడకంటి వెంకట్‌లు5 తులాల వెండి చొప్పున వెండి కడియాలను మల్లయోదులకు బహుకరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, మాజీ వైస్ ఎంపిపి గౌసోద్దిన్, జాతర కమిటీ అధ్యక్షులు యూనుష్ ఖాన్, ఉపాధ్యక్షులు గొల్లనర్సింలు, ప్రధానకార్యదర్శి అబ్దుల్‌వహాబ్, కోశాధికారి సయ్యద్ ఆహ్మద్ పాల్గొన్నారు.

క్రీడల్లో సత్తాచాటిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

ప్రతిభ చాటిన క్రీడాకారులకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం

చౌటకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెం గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు యువ ఖేల్ ఉత్సవ్-2025 జిల్లా స్థాయి స్పోర్ట్స్‌లో సత్తా చాటారు. జిల్లా కేంద్రమై సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో మూడు రోజుల పాటు సాగిన కబడ్డీ పోటీల్లో విజేత జట్టుగా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టు నుంచి డి సోనేష్, ఆర్‌దేవదాస్, జె మహేష్, డి ధన్‌సింగ్‌లు రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మంగళవారం ఆర్‌డిఓ పాండు, తహసీల్దార్ మన్నె కిరణ్‌కుమార్, మెట్రిన్ శోభలు ప్రత్యేకంగా అభినందించారు.

ముగిసిన ఎన్‌వైకె జిల్లాస్థాయి యువ ఖేల్ పోటీలు

సంగారెడ్డి మున్సిపాలిటీ ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: రెండు రోజులపాటు సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో జరిగిన యువకేల్ పోటీలు మంగళవారం ముగిశాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ముఖ్య అతిథులుగా ఎన్‌వైకే రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆర్. వెంకటేశం, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. చంద్రశేఖర్ , జిల్లా క్రీడల అధికారి ఖాసీం భేగ్ లు పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పిఈటి సంఘ బాధ్యులలు సుభాష్‌గౌడ్, కిష్టయ్య, రమేష్ రామగౌడ్ పాల్గొన్నారు,

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

ముగిసిన భవాని మాత జాతర ఉత్సవాలు

-9 రోజులు ఆలయంలో నిత్యం పురాణం, భజనలు... పల్లకి సేవతో ముగిసిన జాతర ఉత్సవాలు

న్యాల్‌కల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని రత్నాపూర్ గ్రామంలో 9 రోజుల నుంచి కొనసాగుతున్న శ్రీభవాని మాత జాతర ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిసాయి. ప్రతి సంవత్సరం ఆలయంలో 9 రోజుల పాటు అమ్మవారి పురాణం, భజనలు నిర్వహించి పూర్ణిమ పర్వదినానికి ముందు రోజు జాతర ముగింపు నిర్వహించడం గత 24 సంవత్సరాలుగా గ్రామంలో ఆనవాయితీగా వస్తోంది. ఈ నెల 2న ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా నిత్యం ఆలయంలో ఉదయం, సాయంత్రం అమ్మవారి పురాణగాథను వినిపిస్తూ రాత్రికి భజనలు చేస్తూ వచ్చారు. ఉత్సవాలు ముగింపులో భాగంగా ఉదయం అందంగా అలంకరించి పల్లకిలో అమ్మవారి నూతన వెండి విగ్రహాన్ని ప్రతిష్టించుకుని, మహిళలు నిండు కలశాలతో పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహిస్తూ భవాని మాత ఆలయానికి చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గ్రామంలోని అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు (కులమతాలకు అతీతంగా) పిల్లాపాపలతో ఒక రోజు ముందే గ్రామానికి చేరుకోవడంతో గ్రామంలో సందడినెలకొంది. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా హద్నూర్ పోలీసు సిబ్బంది నిఘా ఏర్పాటు చేశారు. శ్రీభవాని మాత 25వ జాతర ఉత్సవాలను పురస్కరించుకుని జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండంగారి తిరుపతిరెడ్డి, న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, డిసిసి ఉపాధ్యక్షుడు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రత్నాపూర్‌లో భవాని మాత జాతర ముగింపు ఉత్సవంలో కలశాలతో పల్లకిని ఊరేగిస్తున్న భక్తులు

గ్రామస్తులకు నచ్చ చెబుతున్న పోలీసులు

అక్రమ పైప్‌లైన్ ఏర్పాటును అడ్డుకున్న గ్రామస్థులు

పోలీసులు గ్రామస్తులకు మధ్య వాగ్వాదం

హత్నూర, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త : హత్నూర మండల, గుండ్ల మాచునూర్ గ్రామ పరిధిలోగల కోవాలెంట్ లేబరేటరీస్ పరిశ్రమ యాజమాన్యం సమీపంలోని నక్కవాగు నుండి కొత్తగా వేస్తున్న పైప్‌లైన్ పనులను మంగళవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. కోవలంట్ లేబరేటరీస్ తీరుపట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ ఆందోళనకు దిగారు. గ్రామస్తులు మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని గ్రామసభ నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి గతంలో వేసిన పైప్‌లైన్‌ను జెసిబితో తొలగించేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని ఆందోళనకారులకు నచ్చచెప్పే ప్రయత్నం చేయగా, ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. పరిశ్రమ యాజమాన్యం అక్కడికి చేరుకొని నూతన పైప్‌లైన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు హామీ ఇచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్నారు. చేసేదేం లేక పోలీసులు పరిశ్రమ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డిని అక్కడికి రప్పించారు. పరిశ్రమ ప్రతినిధి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూనూతన పైప్‌లైన్ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు గ్రామపంచాయతీకి రాతపూర్వకంగా రాసి ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కలెక్టర్, బిసిబి అధికారులకు ఫిర్యాదు... కోవలంట్ లేబరేటరీస్ పరిశ్రమ అక్రమంగా వేస్తున్న పైప్‌లైన్‌తోపాటు పరిశ్రమ ఆవరణలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు పెద్దసంఖ్యలో సంగారెడ్డికి తరలివెళ్లి జిల్లా కలెక్టర్, పిసిబి ఈఈలను కలిసి ఫిర్యాదు చేశారు. పరిశ్రమ వేస్తున్న పైప్‌లైన్ ద్వారా పరిశ్రమ వ్యర్థ జలాలను నక్క వాగులోకి వదిలి పరిసరాలను విషతుల్యం చేసే ప్రమాదం ఉందని వారు అధికారులకు వివరించారు. దీంతో విచారణ చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

సర్వతోముఖ యాగాన్ని దర్శించుకున్న నరోత్తం

ఝరాసంగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని క్రిష్ణాపూర్‌లోని శ్రీ దత్త మార్తాండ మందిరం ముక్తాశమంలో నిర్వహిస్తున్న సర్వతోముఖ యాగంలో మాజీ ఎస్సీ కమిటీ చైర్మణ్ వై.నరోత్తం పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శంకర్, సూర్యప్రకాశ్, జి నర్సింలు బస్వరాజ్ పాటిల్, ఆగమయ్య, సుధాకర్, చెంగల్ జైపాల్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే రాళ్ల వర్షం : ఎమ్మెల్యే

కంది, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై రాళ్ల వర్షం కురిపిస్తారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మండల పరిధిలోని చీమ్నపూర్‌లో కట్టమైసమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చింత ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అవగాహన లేని పాలన సాగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు కృష్ణగౌడ్, ప్రభాకర్, మోహన్‌రెడ్డి, మనోహర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలను పురస్కరించుకొని తాహసీల్దార్ గ్రేసీబాయి మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్‌లో అందుబాటులో ఉన్న వసతులను ఆమె పరిశీలించారు. ర్యాంప్, టాయిలెట్స్, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాహశీల్దార్ గ్రేసీబాయి పాఠశాలలోని మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్, రామకృష్ణ గౌడ్, ఏఎస్ఐ సునీత తదితరులు ఉన్నారు.

ముగిసిన పాత పంటల జాతర

ఝరాసంగం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం రోజున న్యాల్‌కల్ మండలంలోని వడ్డి గ్రామంలో ప్రారంభమైన 25వ పాత పంటల జాతర మంగళవారంతో ముగిసాయి. మండల పరిధిలోని మాచ్‌నూర్ గ్రామంలో జాతర ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపల్ సైటిస్ట్ డాక్టర సోమ మర్ల, ప్లాంట్ ప్రొటక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫార్మర్ హెల్ ఆఫ్ ఎన్‌బిపిజిఆర్ డాక్టర్ శరత్‌బాబు, మాజీ శాసన మండలి సభ్యులు, తెలంగాణ వ్యవసాయ, రైతులు సంక్షేమ కమిషన్ సభ్యులు రాములు నాయక్, ప్రత్యేక అతిథులుగా ఝరాసంగం పోలీసు ఠాణా ఎస్ఐ టి నరేష్, వ్యవసాయ అధికారి బి హరి వెంకట ప్రసాద్, ఏడిఏ బిక్షపతి, నాబార్డ్ డిడియం కృష్ణతేజ, తెలంగాణ వ్యవసాయ,రైతుల సంక్షేమ కమిషన్ సభ్యులు జి గంగాధర్, యం భవానిరెడ్డి, శిక్షణ కలెక్టర్ మనోజ్‌లు హాజరై పాత పంటలతో కలిగే ప్రయోజనాలపై, పాత పంటల సంరక్షణకు డిడిఎస్ చేస్తున్న కృషిని వివరించారు. న్యాల్‌కల్ మండలంలోని వడ్డిలో ప్రారంభమైన పాత పంటల జాతర న్యాల్‌కల్, రాయికోడ్, కోహీర్, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని ఆయా గ్రామాల గుండా ఝరాసంగం మండలంలోని మాచ్‌నూర్‌కు పాత పంటల విత్తనాలతో అందంగా అలంకరించిన ఎడ్ల బండ్ల ఊరేగింపుతో చేరుకున్నాయి. డిడిఎస్ మహిళా సంఘాలు, డిడిఎస్ బాధ్యులు కోలాటలు ఆడుతూ పాత పాటలను ఆలపిస్తూ గ్రామాల్లో నిర్వహించిన ఊరేగింపులు జాతరకు హైలెట్‌గా నిలిచాయని చెప్పవచ్చు. ముగింపు కార్యక్రమంలో డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ రుక్మిణిరావు, సీనియర్ సంఘం కార్యకర్త పర్మన్‌గారి నర్సమ్మ తదితరులు పాల్గొని తమ పాత పంటల ప్రాముఖ్యతపై వివరించారు. 2024లో విద్యార్థులకు నిర్వహించిన జీవ వైదిద్య పోటీలలో ప్రభిత చాటిన విజేతలకు బహుమతులు అందచేశారు.

అర్చకులు రంగరాజన్‌పై దాడి హేయం

నర్సాపూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త : చిలుకూరి దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిపిన దాడి హేయమని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచార ప్రముఖ్ కట్ట రాజగోపాల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్‌లో ఆయన చిలుకూరి దేవాలయ ప్రధానార్చకులు రంగరాజన్‌పై దాడిపట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కట్ట రాజగోపాల్ ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ వనముల ఓంకార్‌తో కలిసి మాట్లాడుతూ రంగరాజన్‌పై దాడికి పాల్పడినవారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. దేవాలయాల పరిరక్షణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి ఒక వ్యక్తి పై చేసిన దాడి అని భావించకుండా హిందూ సమాజంపై చేసిన దాడి అని పేర్కొన్నారు. ధర్మ పరిరక్షణ ముసుగులో వ్యక్తిగత ప్రయోజనాల కోసం స్వార్థపూరిత చర్యలకు పాల్పడేవారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తండాలో తీవ్ర మంచి నీటి ఎద్దడి

కంగ్టి, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: వేసవి కాలం రాకముందే తీవ్ర తాగునీటి సమస్య మొదలైంది కంగ్టి మండలంలోని దెగుల్‌వాడీ చందర్‌నాయక్ తండా, జీర్గితండా పరిధిలోని రాంసింగ్ తండాకు మిషన్ భగీరథ, నీళ్లు రావడం లేదని తండావాసులు తెలిపారు. మంగళవారం తండా వాసులు మాట్లా డుతూ గత నెలల కొద్ది నీళ్లు రాకుండా, మా తండాకు వచ్చే నీటి పంపు పైన దెగుల్‌వాడీ గ్రామస్థులు నల్లాలకు రంధ్రాలు చేసి అక్కడ నల్లాలు ఏర్పాటు చేసి వినియోగించుకుంటున్నారని తండా వాసులు తెలిపారు. గ్రామంలోని యువకులు చెరకు నరకడానికి వలసలకు వెళ్లిపోయారని వృద్ధు లకు దూరం నుంచి నీళ్లు తెచ్చుకోవడం ఇబ్బంది కరంగా ఉందని వారు తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా నీళ్లు రావడం లేదని డైరెక్ట్‌గా వెళ్లే పంపుకు రంధ్రం చేశారని, ముందుకు నీళ్లు వెళ్లక పోగా ట్యాంకులు నిండటం లేదన్నారు. అదే విధంగా తండా చుట్టూ ప్రైవేట్ బోర్లుఉన్న కొందరి పంటలు ఎండిపోతున్నాయని నీటిని తీసుకెళ్లేందుకు రానివ్వడం లేదని వారు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి తండా ప్రజల నీటిసమస్య తీర్చలనితండా వాసులు కోరుతున్నారు.

డంపింగ్‌యార్డ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు

గుమ్మడిదల, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త: గుమ్మడిదల మండల జేఏసీ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా మంగళవారం వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. పొలాల్లో ఉండే పాడి పశువులను రోడ్డుపైకి తీసుకొచ్చి ఊరేగింపు చేసి డంపింగ్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల మహిళలు స్వచ్ఛందంగా రోడ్డుపైకి వచ్చి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్‌యార్డ్ అనుమతులను వెంటనే రద్దు చేయాలని, పచ్చని పల్లెల వాతావరణాన్ని కలుషితం చేసే హక్కు ఎవరు కల్పించారని ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతన్నలు కన్నీరు పెడితే పాలకులు కాలగర్భంలో కలుస్తారని నాయకులు, ప్రజలు కన్నెర్ర చేసి గ్రామాల పురవీధుల్లో ర్యాలీలు, నిరసనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ హైదరాబాద్ చెత్తను తీసుకువచ్చి పల్లెల వాతావరణాన్ని కలుషితం చేయడానికి గత ప్రభుత్వాలు అనుమతులు ఇచ్చినప్పటికీ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి అనుమతులను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వాల తప్పిదం వల్ల గుమ్మడిదల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలని తప్పుడు నిర్ణయం తీసుకున్న స్వార్థ రాజకీయ నాయకులు ఈ ప్రాంత ప్రజల ఉసురు తలిగి నాశనమైపోతారని హెచ్చరించారు.

డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు

వారి పరిస్థితి ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వానికి పట్టకుండా ఉండడాలంటే వెంటనే ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని డంపింగ్‌యార్డ్ ఏర్పాటును నిలిపివేయాలంటూ ఆదేశాలను జారీ చేయాలని కోరారు. నిలిపి వేస్తున్నామని ఆదేశాలు జారీ అయ్యే వరకు నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తూనే ఉంటామని, ఎంత మంది పోలీసు బలగాలు వచ్చినప్పటికీ మా పోరాటాలను నిలిపివేయలేరని హెచ్చరించారు. మరోవైపు నల్లవల్లి గ్రామంలో రోజువారీగా నిరసనలు, సమ్మెలు నేటికి 7వ రోజుకు చేరుకున్నాయి.

ఈ కార్యక్రమంలో మండల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ చిమ్ముల జైపాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్య క్షుడు అమ్మగారి సదానందరెడ్డి, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కుమార్‌గౌడ్, పుట్ట నర్సింగరావు, ఎం.నరేందర్‌రెడ్డి, మద్దుల బాల్‌రెడ్డి, పడమటి లక్ష్మారెడ్డి, విమ్ముల దేవేందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్‌రెడ్డి, చెన్నంశెట్టి ఉదయ్ కుమార్, వివిధ మహిళా సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

13న రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

న్యాల్‌కల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ఈ నెల 13వ తేదీన ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఓటరు జాబితాపై సమావేశం నిర్వహించినట్లు ఎంపిడిఓ కవలాస్ రాజశేఖర్ తెలిపారు. ఈ నెల 11న ఎంపిటిసిల వారిగా పోలింగ్ కేంద్రం డ్రాఫ్ట్‌ను తయారు చేసినట్లు ప్రచురించామన్నారు పోలింగ్ జాబితాపై అభ్యంతరాలు ఉంటే మండల పరిషత్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 13న ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజురుకావాలని ఎంపిడిఓ రాజశేఖర్ కవలాస్ సూచించారు.

ఆర్వో ప్లాంటును ప్రారంభించిన ఆర్‌డిఓ

ఆశ్రమ పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డిఓ పాండు

చౌటకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని బొమ్మారెడ్డి గూడెంలోని గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆర్‌డిఓ పాండు ఆర్వోప్లాంట్‌ను ప్రారంభించారు. మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం అందించాలంటూ విద్యార్థులు ఇటీవల నిరసన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు విధితమే. కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి అఖిలేష్‌రెడ్డి, ఆర్‌డిఓ పాండు, చౌటకూరు తహసీల్దార్ మన్నె కిరణ్‌కుమార్ పాఠశాలకు సందర్శించి రాత్రికి బసచేశారు. ప్రత్యేక నిధుల కింద రూ. 15 లక్షలు, ఆర్వోప్లాంట్, కిటికీలకు దోమల జాలీలు అమర్చేందుకు అధికారులు హామి చేశారు. హామిలో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను అధికారులు ప్రారంభించారు.

10 విద్యార్థులపై ప్రత్యేక దృష్టి...

పాఠశాలలో 10వ తరగతిలో విద్యను అందుకుంటున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని ఆర్‌డివో పాండు సిబ్బందికి సూచించారు. పరీక్షలు సమీపిస్తున్నందుకు విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అందుకుని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్‌డిఓ పాండు భోజనం వడ్డించారు. బొమ్మారెడ్డిగూడెం తండా వాసులు తరుచుగా పాఠశాలకు వస్తున్నట్లు తెలుసుకున్న ఆర్‌డిఓ పాండు వాచ్‌మెన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనుమతి లేకుండా ఇతర వ్యక్తులు పాఠశాలకు వస్తే కేసులు నమదు చేయాలని ఎస్ఐని ఆర్‌డిఓ ఆదేశించారు.

శ్రీశైలంకు శివస్వాముల పాదయాత్ర

మనూర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలంలో భ్రమరాంబ సమేతంగా కొలువున్న శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు శివస్వాములు మంగళవారం పాదయాత్రగా బయలుదేరారు. మండల పరిధిలోని బాదల్‌గావ్, దోసపల్లి తదితర గ్రామాలకు చెందిన శివస్వాములు గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించి పాదయాత్రగా పయనమయ్యారు. పాదయాత్రగా వెళ్లిన వారిలో వెంకటరామిరెడ్డి గురుస్వామి, డాక్టర్ అమృత్‌గురుస్వామి, అశోక్, మారుతి శివస్వాములు, భక్తులు ఉన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

పాపన్నపేట్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: మిన్పూర్ 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కుర్తివాడ, యూసుఫ్‌పేట్, మిన్పూర్ గ్రామాలకు ఈ నెల 12న విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ నర్సింలు పేర్కొన్నారు. వేసవి కాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకుండా ఉండేందుకు ముందస్తుగా మిన